ప్రజల మాట ప్రగతి బాట

# మెదక్
నియోజకవర్గం


హవేళీఘనపూర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శేరి నారాయణరెడ్డి


మెదక్ ఆరో వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం

**• అన్నివర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే • హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి**

మెదక్ రూరల్/మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట/నిజాంపేట, నవంబర్ 19: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని హవేళీఘన్‌పూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. హవేళీఘనపూర్ మండలంలోని జక్కన్నపేటలో ఆదివారం ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బూత్ స్థాయి నాయకులు ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో వివరించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, దుర్గరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

☛ మెదక్ మండలంలోని తిమ్మనగర్‌లో ఆదివారం సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులుతో కలిసి మహిళలు ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

☛ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషితోనే మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మెదక్ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ రాగి అశోక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.

మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేయ్యాలని అభ్యర్థించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం పద్మాదేవేందర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, మోచి కిషన్, సంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. 15, 30 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, జెల్ల రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

☛ బీఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని జిల్లా లయన్స్ క్లబ్ చైర్మన్, రామాయంపేట ఆరవ వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి ప్రజలను కోరారు. ఆదివారం రామాయంపేట పట్టణంలోని ఆరవ వార్డులో వీధివీధినా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాధరి కిషన్, బీరస్వామి, భాను, సంజీవ్, ఊర నరేశ్, బాలరాజు, స్వామి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

☛ అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొమ్మాట బాబు అన్నారు. ఆదివారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డితో కలిసి ఆయన మండల కేంద్రం నిజాంపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఎల్లం, తదితరులు ఉన్నారు.


మెదక్: తిమ్మనగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మి, మహిళలు


మెదక్ 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామాయంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరి


నిజాంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కొమ్మాట బాబు, కిష్టారెడ్డి


హవేళీఘన్‌పూర్: పోచంరాల్ వద్ద పోలీస్ చెక్‌పోస్ట్‌ను పరిశీలించి, సూచనలు చేస్తున్న జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయకుమార్

## సీసీ కెమెరాలు 24 గంటలు పని చేయాలి

**• జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ కుమార్ ఆదేశం**

మెదక్ రూరల్, నవంబర్ 19: సాధారణ ఎన్నికల్లో భాగంగా హవేళీఘన్‌పూర్ మండలం పోచంరాల్ వద్ద ఉన్న పోలీస్ చెక్‌పోస్టును ఆదివారం జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ కుమార్ ఐఆర్ఎస్ పరిశీలించారు. సాయుధ దళాలకు, తనిఖీ బృందాలకు పలు సూచనలు చేశారు. చెక్‌పోస్టు వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పని చేయాలని, ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని ఔరంగబాద్‌తండా, పాటిగడ్డ తండాలో పర్యటించారు. ఆయన గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, సరైన నాయకుడి ఎన్నుకోవాలంటే ఓటే ప్రధాన ఆయుధమని అవగాహన కల్పించారు.


కరాటేలో బంగారు పతకాలు సాధించిన చిన్నారులు

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెదక్ చిన్నారులకు బంగారు పతకాలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 19: మేడ్చల్‌లో యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెదక్ చిన్నారులు బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితరల రాష్ట్రాల నుంచి 1500 మంది విద్యార్థులు పాల్గొనగా.. పృథ్వీక, సుహానిక, తన్వీ, శ్రేయన్, కార్తీక్ బంగారు పతకాలు సాధించినట్లు రెంజుకీ షోటోకాన్ కరాటే డైరెక్టర్ నగేశ్ వెల్లడించారు. పోటీల్లో బంగారు పతకాలు సాధించిన చిన్నారులను నగేశ్‌తో పాటు కరాటే మాస్టర్లు దినాకర్ తదితరులు అభినందించారు.


మల్లికార్జునస్వామి సన్నిధిలో భక్తులు

## మల్లన్నకు భక్తుల పూజలు

మెదక్ రూరల్, నవంబర్ 19: మెదక్ మండలంలోని మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్టపై కొలువుదీరిన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో కార్తికమాసం పురస్కరించుకుని ఆదివారం ఆలయ పూజారి మల్లన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు స్వామికి ఒడిబియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


ఉత్తమ అవార్డును అందుకుంటున్న రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన రాజశేఖర్‌రెడ్డి

రామాయంపేట, నవంబర్ 19: లయన్స్ క్లబ్‌ను ఇంటర్‌నేషనల్ స్థాయికి తీసుకుపోయిన రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, రామాయంపేట లయన్స్ క్లబ్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డికి ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లోని కొంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ పాస్ట్ గవర్నర్ డగ్లస్ అలెక్సన్డర్, జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో వైస్ గవర్నర్లు నగేశ్ పంపాటి, అమర్‌నాథ్‌రావు, ప్రకాశ్‌రావు, సూర్యారావు, బసవేశ్వర్‌రావు, కొడాలి కిశోర్, మర్రి ప్రవీణ, విజయలక్ష్మి, జోన్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, దామోదర్‌రరావు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

హత్నూర, నవంబర్ 19: నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మరోమారు అధికారం కట్టబెట్టాలని త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలువాలని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహులు, జడ్పీటీసీ ఆంజనేయులు, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.